


# నవభూమి

## నల్లగొండ

అనుబంధం

14 మార్చి ,2025 శుక్రవారం పేజీలు:3

www.epaper.navabhoomi.in


### సమస్యల పరిష్కారానికి 17,18న అంగన్వాడీల

# 48 గంటల సమ్మె

◆ సమ్మె నోటీస్ అందజేసిన యూనియన్




**మిర్యాలగూడనావభూమి మార్చి 13:-** సమస్యలను పరిష్కరించాలని అంగన్వాడీలు ఈనెల 17, 18 తేదీలలో 48 గంటల పాటు సమ్మె నిర్వహించనున్నారు ఈ సమ్మెకు సంబంధించిన నోటీసులు బుధవారం సిడిపిఓ కార్యాలయంలో బిసి కవితకు అందజేశారు ఈ సందర్భంగా తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయు) కార్యదర్శి బొందు పార్వతి, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి పట్టణ కార్యదర్శి తిరుపతి రామ్మూర్తి లు మాట్లాడుతూ ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేసే పిఎం శ్రీ పథకాన్ని మొబైల్ అంగన్వాడి సెంటర్ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా ఆపాలని, అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రతి నెల ఒకటిన వేతనాలివ్వాలని, అంగన్వాడీలను సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం పర్మినెంట్ చేయాలని, ఎన్నికలో ఇచ్చిన హామీ ప్రకారం 18 వేలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించాలని ఎండాకాలంలో ప్రభుత్వ పాఠశాలలకు సమానంగా వంటి పూట బడి మే నెల అంతా ఇద్దరికీ సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మంత్రి సీతక్క హామీ ప్రకారం రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్ కు 2లక్షలు, ఆయాకు ఒక లక్ష, పెన్షన్, విఆర్ఎస్ సౌకర్యం కల్పించాలని, ఆన్లైన్ యాప్లన్నిటిని రద్దుచేసి ఒకే యాప్ ఉండే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. ఖాళీ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు వీటితో పాటు అనేక సమస్యలు ఉన్నాయని వాటిని వెంటనే ప్రస్తుత జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి పరిష్కరించాలన్నారు. ఇందుకై ఈనెల 17, 18న కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహిస్తున్నామని అంగన్వాడీలు సంఘాలకు అతీతంగా అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు స్వరాజ్యం, రాదాబాయి, ప్రమీల, అరుణ, సైదమ్మ, రషీద బేగం, షాహీన్ పాల్గొన్నారు.

### రచయిత్రి మొల్లమాంబ విగ్రహాన్ని

## ఆవిష్కరించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్





### మిర్యాలగూడలో ఎస్ఎస్సి పరీక్షలకు

# 12 కేంద్రాలు

◆ హాజరుకానున్న 2,750 మంది విద్యార్థులు

◆ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు చేరిన ప్రశ్న పత్రాలు



**మిర్యాలగూడ నవభూమి, మార్చి 13:-** మిర్యాలగూడ పట్టణంలో ఈనెల 21 నుండి ప్రారంభం కానున్న ఎస్ఎస్సి పరీక్షలకు 12 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మిర్యాలగూడ మండల విద్యాధికారి ఎల్.బాలునాయక్, కస్టోడియన్ గుడిపాటి కోటయ్య తెలిపారు. పది పరీక్షలు ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 వరకు జరుగుతాయన్నారు. అన్ని కేంద్రాలలో పరీక్షలకు హాజరై విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలను కల్పించడం జరుగుతుందన్నారు. పకడ్బందీ ఏర్పాటుల నడుమ సీసీ కెమెరాలు నిఘాలో పరీక్షలు జరుగుతాయని తెలిపారు. మిర్యాలగూడ పట్టణంలోని 12 పరీక్ష కేంద్రాలలో 2750 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని వివరించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల 200 మంది విద్యార్థులు, జడ్పి బాలికల ఉన్నత పాఠశాలలో 200 మంది విద్యార్థులు, సెంట్ మేరీ హైస్కూల్లో 240 మంది విద్యార్థులు, భారత్ హైస్కూల్లో 150 మంది విద్యార్థులు, హౌసింగ్ బోర్డ్ కాలనీ చైతన్య హైస్కూల్లో 200 మంది విద్యార్థులు, బకాల్వాడ జడ్పి హైస్కూల్లో 200 మంది విద్యార్థులు, ఎస్పిఆర్ స్కూల్లో 280 మంది విద్యార్థులు, కాకతీయ స్కూల్లో 240 మంది విద్యార్థులు, కృష్ణవేణి స్కూల్లో 240 మంది విద్యార్థులు, అభ్యాస్ టెక్నో హైస్కూల్లో 280 మంది విద్యార్థులు, కృష్ణ కాలనీ శ్రీచైతన్య స్కూల్లో 280 మంది విద్యార్థులు, శివాని హైస్కూల్లో 240 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారన్నారు.పోలీస్ స్టేషన్ కు చేరిన 10వ తరగతి ప్రశ్నాపత్రాలు ఈనెల 21నుండి ప్రారంభం కానున్న ఎస్ఎస్సి పరీక్షల ప్రశ్నాపత్రాలు గురువారం మిర్యాలగూడ టౌన్ టు పోలీస్ స్టేషన్ లో మండల విద్యాధికారి బాలునాయక్, పేపర్ కస్టోడియన్లు గుడిపాటి కోటయ్య, కందిమల్ల వెంకటరెడ్డి ల ఆధ్వర్యంలో సిఎస్, డిఓల సమక్షంలో డిపాజిట్ చేసి లాకప్ కు సీల్ చేయడం జరిగిందన్నారు.

# ఎల్ఆర్ఎస్ వేగవంతం చేయాలి



# కవయిత్రి మొల్లమాంబ జీవితం ఎందరికో ఆదర్శం






**కోదాడ మార్చి 13(నవభూమి ప్రతినిధి)** కవయిత్రి మొల్లమాంబ జీవితం ఎందరికో ఆదర్శమని మొల్లమాంబ సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి రామారావు అన్నారు. గురువారం పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తాలో మొల్లమాంబ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మామిడి రామారావు మాట్లాడుతూ... పదిహేనోవ శతాబ్దంలోనే రామాయణాన్ని తెలుగు అనువాదం చేసిన మొదటి మహిళ మొల్లమాంబ అని గుర్తుచేశారు. మొల్లమాంబ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని మహిళలు అన్నిరంగాల్లో ముందుకు రానివ్వలని కోరారు. కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో త్వరలోనే మొల్లమాంబ విగ్రహాన్ని ప్రతిష్టిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సలిగంటి రామారావు, లక్ష్మణ్ రావు సలిగంటి మురళి, దామోదర్,ప్రసాద్,వెంకట్,సూర్యనారాయణ, రంగా, నాగరాజు,పాపారావు, లక్ష్మీనారాయణ, దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

# నేడు స్వామి వారి తిరు కల్యాణ మహోత్సవం

**కోదాడ 13మార్చి(నవభూమి ప్రతినిది)** మండల పరిధిలోని తొగర్రాయి గ్రామంలోని ప్రాచీన రుక్మిణి సత్యభామ గోదాదేవి సమేత శ్రీ సంతాన వేణుగోపాల స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవం శుక్రవారం రాత్రి నిర్వహిస్తున్నట్లు దేవాలయ చైర్మన్ అమరనాయిని వెంకటేశ్వరరావు తెలిపారు. గురువారం వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాల లో భాగంగా ఉదయం స్వామివారికి నవ కలశ స్నపనం పంచామృత అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ముందుగా విశ్వక్సేన పూజ పుణ్యాహవాచనం జరిపి 9 కళాశాలలో పంచామృతాలు, పవిత్ర నదీ జలాలు సుగంధ ద్రవ్యాలు నింపి స్వామి వారి ఉత్సవమూర్తులకు మూల మూర్తులకు అభిషేకము జరిపారు. నల్లాన్ చక్రవర్తుల రామకృష్ణ ఆచార్యులు, దేవాలయ అర్చకులు ముడుంబ విష్ణువర్ధన ఆచార్యుల ఆధ్వర్యంలో వేద మంత్రాలతో పూజా కార్యక్రమాలు ప్రారంభించారు. అభిషేకం తరువాత స్వామివారికి దేవాలయ ధర్మకర్తలు యాదా రమేశ్ విజయలక్ష్మి, యాదా శ్రీనివాసరావు జ్యోతి దంపతులు నూతన పట్టు వస్త్రాలు సమర్పించారు. సాయంత్రం దీక్షాధారణ అంకురార్పణ ధ్వజపట ఆదివాసము తీర్థ ప్రసాద వినియోగం జరిగింది. గురువారం రాత్రి స్వామి వారి తిరు కల్యాణ మహోత్సవం జరగనున్నది. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ అమరనాయిని వెంకటేశ్వరరావు - సంధ్య దంపతులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





# ఎల్‌ఆర్‌ఎస్ వేగవంతం చేయాలి

- పీడిఎస్ బియ్యం 2 రోజులే ఆటంకం...ప్రస్తుతం అందిస్తున్నాం
- జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్



**మిర్యాలగూడ నవభూమి, మార్చి 13:-** ప్రజలకు లే ఔట్ క్రమబద్ధికరణ (ఎల్‌ఆర్‌ఎస్)పై సంపూర్ణ అవగాహన కల్పించాలని, ఎల్‌ఆర్‌ఎస్ వేగవంతం చేయాలని మిర్యాలగూడ మునిసిపల్ ప్రత్యేక అధికారి, నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ కోరారు. గురువారం స్థానిక మునిసిపల్ కార్యాలయ మీటింగ్ హాలులోజరిగిన అధికారులు, సిబ్బంది, వార్డు ఆఫీసర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎల్‌ఆర్‌ఎస్ గురించి దరఖాస్తు దారులు మున్సిపాలిటీకి వస్తే అవగాహన ఉన్న అధికారిగాని సిబ్బందిని హెల్ప్ డెస్క్ లో ఏర్పాటు చేసి సలహాలు, సూచనలు అందించి త్వరగా క్రమబద్ధికరించాలని కోరారు. ఆస్తి, నీటి పన్ను వంద శాతం వసూలు చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని కోరారు. అంకితభావంతో పని చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా ప్రతి వార్డులో నీటి సరఫరా, పారిశుధ్య పనులు సంపూర్ణంగా చేయాలని ఫిర్యాదులు రాకుండా చూడాలని వార్డు ఆఫీసర్లను ఆయన కోరారు. ప్రజా పంపిణి వ్యవస్థ కింద చౌక ధరల దుకాణాల (రేషన్ షాపుల) ద్వారా బియ్యం అందిస్తున్నామని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు. జిల్లాలో ప్రజా పంపిణి వ్యవస్థ కింద మార్చి నెల ఒకటో తారీకు నుండి చౌక ధరల దుకాణాలకు బియ్యం 50 శాతం మాత్రమే సరఫరా చేశారని ఆయన దృష్టికి తీసుకెళ్లగా రెండు రోజులు మాత్రమే బియ్యం ప్రజలకు అందలేదని ప్రస్తుతం అందిస్తున్నామని ఆయన తెలిపారు. నిరాటంకంగా సరఫరా చేస్తున్నామని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు లేవని ఆయన అన్నారు. అదేవిధంగా జిల్లాలోని మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీ లలో వేసవిలో తాగు నీటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. జనవరి 26న ప్రత్యేక అధికారిగా బాధ్యత లు చేపట్టిన అనంతరం తొలి సారి మున్సిపాలిటీకి అడిషనల్ కలెక్టర్ తొలి సారి రావడంతో కమీషనర్ స్వాగతం పలికారు. ఆయన వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్, మునిసిపల్ కమీషనర్ ఎండి. యూసుఫ్, డిఇఇ బి.వెంకన్న టీపిఓ సోమయ్య, టీపిఎస్ అంజయ్య ఉన్నారు.





## రచయిత్రి మొల్లమాంబ విగ్రహాన్ని

# ఆవిష్కరించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ నవభూమి, మార్చి 13:-**ప్రముఖ రచయిత్రి శ్రీ శ్రీ కుమ్మరి మొల్లమాంబ 560 వ జయంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలో సాగర్ రోడ్డుపై కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో గురువారం నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ శ్రీ శ్రీ కుమ్మర మెల్లమాంభ విగ్రహాన్ని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ విగ్రహ ఆవిష్కరణ చేసి పూలమాలతో వారికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొట్ట మొదటి మహిళా రచయిత్రి శ్రీశ్రీ శ్రీ మొల్లమాంబ ఆమె రచించిన మొల్ల రామాయణం ఆరోజుల్లో ఎంతో ప్రసిద్ధి చెంది ఆమె మంచి కీర్తి గడించిందన్నారు. మొల్ల తన జీవితాంతం రచించిన కవితలు తెలుగు మాట్లాడే చోట, దేశవ్యాప్తంగా పాడబడతాయన్నారు. వారి సరళత, తీవ్రమైన ఆధ్యాత్మిక ఉత్సాహం గత ఐదు వందల సంవత్సరాలుగా వాటిని ప్రజాదరణ పొందేలా చేశాయన్నారు. వారి జీవన విధానం ఎంతో మందికి ఆదర్శమని వారి కీర్తిని రానున్న తరాలకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నూకల వేణుగోపాల్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుకూరు బాలకృష్ణ, కాంగ్రెస్ మైనారిటీ సెల్, ఎంపిటీసీ సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి బెజ్జం సాయి, ఎన్ఎస్ఐయు జిల్లా అధ్యక్షులు ఎం.ఎ.సలీం, ఎం.ఎ. ఆరిఫ్, షేక్ అబ్దుల్లా, బిఎల్ఆర్ బ్రదర్స్, కుమ్మరి సంఘం నాయకులు పాల్గొన్నారు.



# బైక్ ఢీ వృద్ధుడి మృతి

**మిర్యాలగూడ నవభూమి మార్చి 13:-** నేరేడుచర్ల మండలం బక్కయ్యగూడెం గ్రామానికి చెందిన మారేపల్లి సైదులు (60) కూలీ పని అతను మిర్యాలగూడ మండలం శ్రీనివాసనగర్ శివారులోని కెఎస్ఎ ఫంక్షన్ హాల్ నందు బంధువుల వివాహం ఉండగా అట్టి వివాహానికి హాజరై బుధవారం మధ్యాహ్నం ఒంటి గంటకు తిరిగి తన గ్రామానికి వెళ్ళుటకు గాను కెఎస్ఎ ఫంక్షన్ హాల్ ముందు గల కోదాడ- జడ్చర్ల రహదారిని దాటుతుండగా అదే సమయంలో తుంగపాడు నుండి మిర్యాలగూడ వైపుకు వెళుతున్న యూనికాన్ మోటార్ సైకిల్ నడుపుతున్న ఎర్రకాల్వతండాకు చెందిన ఆటో ప్రసాద్ తన మోటార్ సైకిల్ ను అతివేగంగా అజాగ్రత్తగా నడిపి రోడ్డు దాటుతున్న మారేపల్లి సైదులును ఢీ కొట్టగా తలకు కుడికాలికి గాయాలు కాగా చుట్టుపక్కల వారు అంబులెన్స్ లో మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం నలగొండ జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తుండగా చనిపోయాడనే విషయం మృతుని కుమార్తె సట్టు నాగమణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహానికి పోస్టుమోర్టమ్ నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.



# వాట్సాప్ గ్రూపులో అనుచిత పోస్టులపై చర్యలు తీసుకోవాలి

### ఎస్ఐకి వినతి పత్రాన్ని అందిస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు



**భూదాన్ పోచంపల్లి నవభూమి** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో గురువారం యూత్ కాంగ్రెస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పురపాలక కేంద్రంలోని కొన్ని వాట్సాప్ గ్రూపులో మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా లోక్సభ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రితో, పాటు జాతీయ నాయకులపై అనుచిత పోస్టులు చేస్తున్న గ్రూప్లపై చర్యలు తీసుకోవాలని యూత్ కాంగ్రెస్ పట్టణ శాఖ అధ్యక్షుడు సీత సుధాకర్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్సై కంచర్ల భాస్కర్ రెడ్డికి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇలాంటి పోస్టుల పెట్టకుండా అడ్మిన్ లకు తగిన సూచనలు అందించడంతోపాటు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గ్యార సందీప్, పట్టణ ప్రధాన కార్యదర్శి జింకల జై సూర్య, జిల్లా కార్యదర్శి చేరాల సుధీర్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి రుద్ర చంద్రప్రకాష్, జింకల కుమార్ ,ఎన్ ఎస్ యు ఐ టౌన్ అధ్యక్షులు కుక్క అరుణ్, మండల ప్రధాన కార్యదర్శి పెంట నవీన్ ,నాయకులు గంగాదేవి మహేష్ ,చేరాల మహేందర్ ,గోలి నందు, వంశీ ,భాస్కర్ ,గుత్తి బాల శంకర్ ,మధు,తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలలో ఘనంగా ధ్వజారోహణం

### ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహిస్తున్న వేద పండితులు

**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి మార్చి 13** భూదాన్ పోచంపల్లి లో శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం ధ్వజారోహణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాబోధిక అగ్ని ప్రతిష్టా హెూమం కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం ధ్వజారోహణ కార్యక్రమం సందర్భంగా బలిహరణం, గరుడ ముద్ద, కార్యక్రమాలను నిర్వహించారు. సాయంత్రం వేళ దేవత ఆహ్వానం, బేరి పూజ, హెూమం, బలిహారం, నివేదన హారతి తదితర కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో పద్మశాలి మహాజన సంఘం అధ్యక్షుడు సీత శ్రీరాములు ,ఆలయ చైర్మన్ అంకం వినోద్ కుమార్, ధర్మకర్తలు మోటే మహేష్ ,చేరాల సుధీర్ , వేషాల మురళి, కూరపాటి బాబు, సకినాల నాగయ్య, గునిగంటి సుభాష్, పెద్దల ముత్యాలు, సైదా గాని రాములు , పోనమోని కావ్య ,వంగూరి బాలకృష్ణ, పవని ముత్యాలు, కుసుమ వెంకటేష్ గోషేక శివకుమార్, జింకల కుమార్, మోశం శీను, చెరుకు శ్రీకాంత్ ,బోడ సత్యనారాయణ, చీరాల శ్రీకాంత్, కోట మహేందర్ రెడ్డి ,చేరాల మహేందర్, శెట్టి మణికుమార్, జింకల శ్రీకాంత్, ఆలయ అర్చకులు మరిగంటి గిరిదాచార్యులు,తదితరులు పాల్గొన్నారు.



# ఎజెపి బిసి గురుకులంలో ఈ నెల 31లోపు దరఖాస్తు చేసుకోవాలి

### ప్రిన్సిపాల్ నవీన్ కుమార్

**మిర్యాలగూడ మార్చి 13:-**నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం అవంతిపురం మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ వెనకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయం( బాలుర) పాఠశాలలో 6, 7, 8, 9వ తరగతి( ఇంగ్లీష్ మీడియం) లో 2025-26 విద్యా సంవత్సరానికి ఖాళీ సీట్లలో ప్రవేశం కొరకు బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఓసి, ఈబీసీలకు చెందిన విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ నవీన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఆన్లైన్లో ఈనెల 31లోపు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు ఏప్రిల్ 20 ఆదివారం జరిగే ప్రవేశ పరీక్షలో కనబరిచిన ప్రతిభ, రిజర్వేషన్ల ఆధారంగా విద్యార్థులు ఎంపిక చేయబడుతుందన్నారు. ఈ అవకాశాన్ని బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు

# అదృశ్యమైన యువకుడు



**మిర్యాలగూడ మార్చి 13:-** మిర్యాలగూడ మండలం కిస్టాపుర%శీ% గ్రామములో తాత్కాలికముగా నివాసం ఉంటున్న బుర్రి వినయ్ (23) అను వ్యక్తి ఈ నెల 9న ఒంటి గంటకు బయటకు వస్తానని చెప్పి వెళ్ళి తిరిగి కిస్టాపుర%శీ%నకు రాకుండా అతని స్వంత ఊరు అయిన దామరచర్ల మండలం తెట్టేకుంట గ్రామంనకు కూడా వెళ్ళకుండా తప్పిపోయాడు. అతని వద్ద గల సెల్ ఫోన్ కూడా స్విచ్ ఆఫ్ ఉన్నదన్నారు. అప్పటి నుండి తప్పిపోయిన వ్యక్తి గురించి గ్రామములో, చుట్టుప్రక్కల, మిర్యాలగూడ%శ్రీ% మొత్తం వెతికి వచ్చినా కాని ఆతని జాడ తెలియలేదు. ఎత్తు సుమారు 5'4, చామన చాయా రంగులో ఉన్నాడు. అతని భార్య బుర్రి టీనా రాణి ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి ముమ్మరంగా వెతుకుతూ దర్యాప్తులో ఉందన్నారు. ఎలాంటి ఆచూకీ తెలిసిన వారు 8712670189 %వా×% మిర్యాలగూడ రూరల్, 87126715151 సీఐ మిర్యాలగూడ రూరల్ సర్కిల్ లకు సమాచారం ఇవ్వాలన్నా రు.

# ఉరి వేసుకుని బెంగాలి యువకుడి మృతి



**మిర్యాలగూడ నవభూమి మార్చి 13:-** పశ్చిమ బెంగాల్ రాష్ట్రనికి చెందిన వ్యక్తి మిర్యాలగూడ లోని శరణ్య గ్రీన్ హెూమ్ లో ఉన్న బెల్ కంపని గెస్ట్ హౌస్ లో సర్వర్ గా పనిచేసే బిశ్వజిత్ చక్రబోటి (44) అను వ్యక్తి తన ఇంటి వద్ద ఆర్థిక ఇబ్బందుల వలన మనస్తాపం చెంది గెస్ట్ హౌస్ లో బుధవారం రాత్రి ఉరి పెట్టుకొని చనిపోయాడు. అతని అల్లుడుగురువారం ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్స్పెక్టర్ పి. నాగార్జున తెలిపారు.

# కేజీబీవీ ప్రారంభమెప్పటికో..?

**కొండమల్లేపల్లి, నవభూమి :** సొం త భవనం కోసం నాలుగేళ్లుగా నిరీక్షించారు. నిర్మాణం పూర్తయ్యిందన్న సంతోషం ఒక వైపు.. రేకుల షెడ్డులో తాము పడ్డ అవస్థలు తీరి పోతా యని అనుకున్న విద్యార్థినుల కల మాత్రం సాకా రం కావడం లేదు. ఏడాదిలో పూర్తి కావాల్సిన కొం డమల్లేపల్లి కేజీబీవీ భవనం నిర్మాణం పూర్తి చేసు కోవడానికి నాలుగేళ్ల కాలం పట్టగా.. నాలుగేళ్లకు నిర్మాణం పూర్తి చేసుకొని నాలుగు నెలలు గడుస్తు న్నా కొండమల్లేపల్లి కేజీబీవీ ఇంకా విద్యార్థినులకు అందుబాటులోకి రాకపోవడంతో విద్యార్థినులు తీవ్ర నిరాశలో ఉన్నారు.రేకుల షెడ్డులో విద్యాభ్యాసం మండల కేంద్రంలోని దేవరకొండ రోడ్డులో ఓ ప్రైవేటు రేకుల షెడ్డులో 6 నుంచి 10వ తరగతి వరకు కేజీబీవీని నిర్వహిస్తున్నారు. ఆ షెడ్డులో మౌ లిక వసతులు లేకపోవడంతో విద్యార్థినులు ఇ బ్బందుల నడుమ విద్యను కొనసాగిస్తున్నారు. ఈ విద్యా సంవత్సరంలో ఒక్కో తరగతికి 40 మంది చొప్పున దాదాపు 220 మందివిద్య నభ్యసిస్తుండగా అద్దె భవనం రేకుల షెడ్డు కావడంతో అరకొర వస తులతో విద్యార్థినులు ఇబ్బందులకు తదితర సమ స్యలతో ఇప్పటికే సుమారు 30 మంది వరకు విద్యార్థినులు టీసీలు తీసుకొని వేరే పాఠశాలలో చేరారు.

# పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి



**ఆలేరు, నవభూమి :** మండలంలోని కొలనుపాక గ్రామంలో ఉన్న ఇళ్లు లేని నిరుపేదలందరికీ గ్రామంలోని ప్రభుత్వ భూమిలో ఇళ్ల స్థలాలు కేటాయించి ఇందిరమ్మ గృహాలు నిర్మించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేశ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆలేరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఇళ్లు లేని పేదలతో కలిసి సీపీఐ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో వారు మాట్లాడారు. గ్రామంలో ప్రభుత్వానికి సంబంధించిన రెండు ఎకరాల భూమిని పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని సీపీఐ పలుమార్లు ప్రభుత్వాన్ని కోరినా ప్రయోజనం చేకూరలేదని వాపోయారు. ఉన్నతాధికారులు ఈ విషయంలో స్పందించేందుకు తాము తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించామన్నారు. అనంతరం తహసీల్దార్ అంజిరెడ్డికి వినతి పత్రం అందచేశారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి చౌడబోయినకనకయ్య, నాయకులు రవి, ప్రవీణ్, చౌడబోయిన పరుశురాములు, భవాని, సంపతి, కావలి మౌనిక, యాట ఉపేందర్ పాల్గొన్నారు.

# పంటలు ఎండుతున్న పట్టించుకోని ప్రభుత్వం



**రామన్నపేట, నవభూమి :** సాగు నీరు అందక రామన్నపేట మండలంలో పంటలు ఎండిపోతున్నాయని, కళ్ల ముందే పంటలు ఎండిపో తుంటే ప్రభుత్వం, అధికారులు పట్టించుకోవడం లేదని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆరోపించారు. ప్రభుత్వం స్పందించి ధర్మారెడ్డిపల్లి, పిల్లాయిపల్లి, కాళేశ్వరం ప్రాజెక్టు నీటిని అందించి, ఎండిపోతున్న ప్రతీ ఎకరాకు రూ.40వేలు నష్టపరిహారం ఇవ్వాలని డమాండ్చేశారు. మంగళశారం రామన్నపేట మండలం కొమ్మాయిగూడెం, శోభనాద్రిపురంలో సాగునీరు లేక ఎండిపోతున్న వరి పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు సరిగా పడక, ఉన్న కాల్వలలో నీరు రాక భూగర్భజలాలు అడుగంటి బోర్లు, చెరువులు, కుంటలు, చుక్క నీరు లేకుండా దర్శనమిస్తున్నాయని పేర్కొన్నారు. కేసీఆర్ పాలనలో రైతులు ఇబ్బంది పడకుండా పంటలకు సాగునీరు అందించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, నీల దయాకర్, కంభంపాటి శ్రీనివాస్, బొక్క మాధవరెడ్డి, మాజీ ఎంపీటీసీ సాల్వేరు అశోక్, గొరిగి నరసింహా, దోమల సతీష్ పాల్గొన్నారు.పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి: సీపీఎం భూగర్భజలాలు అడుగంటి ఎండిన వరి పంట పొలాల రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేవారు. కొమ్మాయిగూడెం సీపీఎం గ్రామశాఖ ఆధ్వర్యంలో ఎండిన వరి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామం చుట్టూ పిలాయిపల్లి, ధర్మారెడ్డిపల్లి, కాళేశ్వరం కాలువలు ఉన్నా నీరు రాక భూగర్భ జలాలు అడుగంటి బోర్లు పోయక పంటలు ఎండిపోతున్నాయన్నారు. యుద్ధ ప్రాతిపదికన అధికారులు పంట నష్టం అంచనా వేసి నివారణ చర్యలు చేపట్టాలని అన్నారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ. 40వేలునష్టపరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేవారు. కార్యక్రమంలో గ్రామశాఖ సీపీఎం కార్యదర్శి శానగొండ వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు ఎర్ర రవీందర్, పొట్లచెరువు నాగయ్య, ఎర్ర కాటమయ్య, సాగర్ల శేఖర్, అంతటి నరసింహా, గుణగంట మల్లేశం, శనగొండ రాము, తిరుపాల మల్లయ్య ఉన్నారు.రాజాపేట: ఎండి పోయిన పంటలకు నష్టపరిహారాన్ని చెల్లించాలని సీపీఐ రైతు సంఘం జిల్లా కార్యదర్గ సభ్యులు కొల్లూరి రాజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.